# కాంగ్రెస్ వలస పక్షులను నమ్మొద్దు

- సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి
- పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు నా కుటుంబ సభ్యులు
- అందరి ఆత్మీయత, ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుస్తా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



సోమారంలో ఇంటింటి ప్రచారంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 27 : ఎన్నికలు రావడంతో అధికారం కోసం కాంగ్రెస్ నేతలు వలస పక్షులను ఇక్కడికి పంపారని, వారి మాటలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని సోమారం, జమస్థాన్‌పురం, మడిపల్లి గ్రామాల్లో అశేష ప్రజానీకం మధ్య ఎర్రబెల్లి ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాల్లో, కరోనా విపత్కర సమయంలో అండగా ఉన్నాను.. ఈ ఎన్నికల్లో తనకు తోడుగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గానికి తాగు, సాగునీరు అందించామని, ఆలయాలను అభివృద్ధి చేశామన్నారు. 60 ఏళ్లు దేశం, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలించినా కరెంటు సరిగా ఉండేది కాదని, ప్రజలు తాగు, సాగునీటి సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తొమ్మిదిన్నరేళ్లలో 24 గంటలు కరెంటు, ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు, పంటలకు సాగునీరందించామన్నారు. ప్రాజెక్టులతో పాటు అనేక చెక్‌డ్యాములు నిర్మించామని చెపారు. తన జీవితంలో ఎక్కువ భాగం కుటుంబ సభ్యుల కంటే జనం మధ్యనే గడిపానని, నియోజకవర్గంలోని ప్రజలు తనను దయన్నఅని ఆప్యాయంగా పిలుచుకుంటారని, దీన్ని అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పుడు తనపై పోటీ చేసే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వలస పక్షి అని, ప్రజలకు వారు తెలియరని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో వారు అబద్దాలు చెబుతున్నారని, ప్రజలు వాస్తవాలు గమనించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఎన్ సుధాకర్‌రావు మాట్లాడుతూ.. దయాకర్‌రావు నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేశారని, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని కోరారు.

### రెడ్డి కులస్తులకు అండగా నిలుస్తా...

తొర్రూరు పట్టణంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన రెడ్డి కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన రాజకీయ జీవితంలో ఏ ఒక్కరికి అన్యాయం చేయలేదన్నారు. తన దగ్గరకు వచ్చే పోలీసు కేసులైనా, భూ వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఎవరి వైపు న్యాయం ఉంటే వారి పక్షాన నిలబడాలని అధికారులకు సూచిస్తానని తెలిపారు. గత ఎన్నికల్లో జంగా రాఘవరెడ్డి పోటీ చేసినా రెడ్డి కులస్తులంతా తనకే మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. రెడ్డి కులస్తులు ఎక్కువ శాతం వ్యవసాయ ఆధారిత పనులే చేస్తారని, బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. తొర్రూరులో ఎకరం స్థలంలో ఫంక్షన్ హాల్ కట్టిస్తామని, అర్హులైన వారికి ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి సామాజిక వర్గంలోని యువతీ యువకులకు వారి నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు ఇప్పించే భాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



కేఎంసీ మైదానంలో వేగంగా జరుగుతున్న సభావేదిక నిర్మాణ పనులు

# నేడు వరంగల్‌కు సీఎం కేసీఆర్

- కేఎంసీ మైదానంలో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభ
- ఏర్పాట్లను పరిశీలించిన చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్యే నన్నపునేని

హనుమకొండ/వరంగల్ చౌరస్తా, నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వరంగల్‌కు సీఎం కేసీఆర్ రానున్నారు. తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరు కానున్నారు. ములుగు రోడ్డులోని ఎల్‌బీ కళాశాలలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. కాగా, సభకు సంబంధించిన ఏర్పాట్లను చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, డీసీపీ బారి సోమవారం పరిశీలించారు. సుమారు 10 ఎకరాలకు పైగా ఉన్న కాకతీయ మెడికల్ కళాశాల మైదానంలో లక్ష మందికి సరిపడా సభ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు హెలికాప్టర్ ద్వారా ఎల్‌బీ కళాశాలకు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో కేఎంసీలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకొని సభలో మాట్లాడనున్నారు.

### భారీ బందోబస్తు..

సుబేదారి : వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో మంగళవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభకు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. సభ ప్రాంగణంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీ ట్రాఫిక్ పోలీసు అధికారులను ఆదేశించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565




మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య**

జనగామ, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల నోడల్ ఆఫీసర్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్ల సమన్వయ సమావేశంలో డీసీపీ సీతారాం పాల్గొన్నారు. జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ, పోలీసు పరిశీలకులు రవిష్‌గుప్తా, రమణ సరస్వతి, తులేశ్వర్ ప్రసాద్, గన్నత్ ఝూ, సుజిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్‌ను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**కౌంటింగ్ కేంద్రాల తనిఖీ..**

కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, రవిష్ గుప్తా, రమణ సరస్వతి, పోలీస్ అబ్జర్వర్ సుజిత్ కుమార్, డీసీపీ సీతారాం, ఉప ఎన్నికల అధికారి సుహాసిని, ఏసీపీలు సంబంధిత ఎన్నికల అధికారులతో కలిసి పెంబర్తిలోని ఎంజేపీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

**నేడు 5 గంటల తర్వాత ప్రచారం బంద్**

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు పోలింగ్ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసినితో కలిసి ఆయన మాట్లాడారు. ఈ నెల 28 సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచార సమయం ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- మోసపూరిత కాంగ్రెస్, మతతత్వ బీజేపీని ఓడించాలి
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



ఇప్పగూడెంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27 : రాష్ట్ర ప్రగతికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ నేపథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కోరారు. సోమవారం మండలంలోని ఇప్పగూడెం, సముద్రాలలో బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు పల్లె రవి, వీరగోని రాజు అధ్వర్యంలో కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మోడల్ కాలనీలో కడియం కూతుళ్లు డాక్టర్ కడియం కావ్య, దివ్య, రమ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామాల్లో అనేక భావాలు కలవారు ఉంటారన్నారు. కానీ ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో సరైన అభ్యర్థి ఎవరో చూడకుండా ఓటు వేస్తే అభివృద్ధి పదేళ్లు వెనక్కిపోతుందన్నారు. ఇప్పగూడెంలోని నాగుల చెరువు పైకి, కాల్వలు కిందికి ఉండడంతో సాగునీరు అందడం లేదని రైతులు తెలుపగా తాను గెలిచిన ఆరు నెలల్లో లిఫ్ట్ ఏర్పాటు చేయిస్తానని శ్రీహరి హామీ ఇచ్చారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు స్టేషన్‌ఘన్‌పూర్‌లో దేవాదుల రిజర్వాయర్ నిర్మించడంతో నేడు రైతులకు దాని ద్వారా రెండు పంటలకు సాగునీరు అందుతున్నదని తెలిపారు. ఇది తనకెంతో తృప్తినిచ్చిందన్నారు. నియోజకవర్గం నుంచి కమ్యూనిస్టులు బరిలో లేనందున ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ప్రకటించాలని వారిని కోరారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు నిజాయితీగా సేవలందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పల్లె రవి, సర్పంచ్‌లు జక్కుల పరశురాములు, గూడెల్లి అశోక్, జూలుకుంట్ల రాజశేఖర్ రెడ్డి, ఎన్నకూస రాంనర్సయ్య, మందరాజు, మందపురం ఎల్లగౌడ్, ఎంపీటీసీ నెలమంచి శైలజా అజయ్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చట్ల యాకయ్య గౌడ్, అకుల నర్సింహరావు, పొగాకు సోమయ్య, వట్టె రత్నాకర్‌రెడ్డి, గొడిశాల విజేందర్, గంగారపు సత్యనారాయణ, జీ.యాదగిరి, యార (సెల్) కొమురయ్య, సముద్రాల ఉప సర్పంచ్ ఇమ్మడి హరిప్రసాద్, గ్రామ అధ్యక్షుడు వీరగోని రాజు, మాజీ సర్పంచ్ తాటికొండ కుమారస్వామి, ఇనుగాల వెంకటకృష్ణా రెడ్డి, కన్నరాజు, చీమల కుమారస్వామి, వీరగోని అశోక్, మాడల్ కాలనీలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, నీల గట్టయ్య, యాకూబ్‌పాషా, ఏదునూరి రమేశ్, హీరాసింగ్, రాజన్న, లక్ష్మణ్, రాఖేశ్, కౌశిక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న కడియం కావ్య